పోలీస్ విచారణకు హాజరైన కూటమి ఎంపీ సి.ఎం.రమేష్

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం సర్కిల్ పోలీస్ స్టేషన్లో విచారణకు టి.డి.పి., బి.జె.పి. కూటమి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సి.ఎం. రమేష్, ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్.ఎన్. ఎస్.రాజు తదితరులు సోమవారం హాజరయ్యారు. ఈ నెల 4వ తేదీన మండలంలోని గాంధీ గ్రామంలో బుచ్చిబాబు ట్రేడర్స్ (టైల్స్)లో జరిగిన రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారుల సోదాల్లో, అధికారుల విధులకు ఆటంకం కలిగించారంటూ అందిన ఫిర్యాదు మేరకు, అనకాపల్లి డి.ఎస్పీ ఎస్.అప్ప లరాజు ఎదుట విచారణకు హాజరయ్యారు. మీడియా సాక్షిగా తాను ఏ తప్పు చేయలేదని, అమాయకుడైన టైల్స్ దుకాణం యాజమాని బుచ్చిబాబును బెదిరించి, స్థానిక తాజా మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, అతని కుటుంబ సభ్యులు అక్రమంగా డబ్బు వసూళ్లు చేసేవారని అన్నారు. టైల్స్ బుచ్చిబాబు టీ.డి.పి.కు మద్దతు ఇస్తున్నారనే కక్ష్య సాధింపుతో అధికార వై.సి.పి. వర్గాలు రాష్ట్ర రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారుల తో దాడులు చేయించారని తెలిపారు. టీ.డి.పి., బి.జె.పి. కూటమి అభ్యర్థుల వాంగ్మూలాన్ని రికార్డ్ చేసుకున్న డి.ఎస్పీ ఎస్.అప్పలరాజు 91 సి.ఆర్.పి.సి. క్రింద సంబంధిత విషయానికి సంబంధించిన రికార్డ్స్ సమర్పించవలసినదిగా ఆదేశించారు. అనంతరం 41 సి.ఆర్.పి.సి. క్రింద స్టేషన్ బెయిల్ మంజూరు చేశారు.

ఫార్మా ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపించాలి

విశాలాంధ్ర - పరవాడ: ఫార్మాసిటీలోని ఆల్కలీ మెటల్స్, అపిటోరియా పరిశ్రమల్లో ఆదివారం తెల్లవారు జామున జరిగిన ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఫార్మాసిటీలో సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ భద్రత ప్రమాణాలు పాటించక పోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయ న్నారు. పరిశ్రమల యాజమాన్యాలు భద్రతను గాలికి వదిలేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఆదివారం జరిగిన ఈ రెండు ప్రమాదాలపై ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపించి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు. అన్ని ఫార్మా పరిశ్రమల్లోను భద్రత ఆడిట్ నిర్వహించా లన్నారు. ప్రమాదాలకు కారణమైన యాజమా న్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. గాయపడ్డ కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని, అపిటోరియా పరిశ్రమలో గాయపడ్డ కార్మికుని కన్నుకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.రమణ, ఎం.ముసలి నాయుడు, జి.చిట్టిబాబు, కె.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ అభ్యర్థుల తరపున ప్రచారం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మండలంలోని వీరనారాయణ, ముకుందపురం, పోతనపూడి, వీరవిల్లి గ్రామాల్లో సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి పైల ప్రసాద్ రావు, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌ను గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేశారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఎస్సీ, ఎస్టీలకు, బీసీలకు 50 సంవత్సరాలకే వృద్ధాప్య పింఛన్ వస్తుం దన్నారు. మూడు నెలలు పెన్షన్ తీసుకోక పోయినా మూడవ నెలలో మూడు నెలల పెన్షన్ ఇస్తారని, అలాగే వికలాంగుల పెన్షన్ జూలై నెల నుంచి 6000 చేస్తానని మొదటి సంతకంగా డీఎస్సీ నిర్వహిస్తానని చెప్పారు. ఈ కార్యక్ర మంలో ఎండల తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు వడ్డీ రాజ్ కుమార్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఉండూరు రాజు ప్రధా న కార్యదర్శి మట్టా చంటి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు శివాజీ, మండల ప్రధాన కార్యదర్శి అచ్యుత రావు, రామకృష్ణతో పాటు వీరనారాయణ సర్పంచ్ కొండ అప్పారావు, మాజీ ఎంపిటిసి ఎర్ర అప్పారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు ముదినాయుడు, జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు, ముకుందపురం గ్రామ శాఖ అధ్య క్షుడు మాలిబాబు, చినమాలిబాబు, సన్నిబాబు, మండల జనసేన ఉపాధ్యక్షుడు రాజు, వీరవిల్లి, పోతనపూడి సర్పంచు సాంబ మూర్తి, వీరవల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నాగేష్, ఎక్స్ ఎంపీటీసీ ప్రాచీర రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారాలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అనకాపల్లి ఆర్డీవో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సమావేశమ య్యారు. చోడవరం యందు వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశము ఏర్పాటు చేసియున్నారు. మంగళవారం సెలవు కావున, ప్రతి వారం రాజకీయ పార్టీ ప్రతి నిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రచారం కొరకు వాహనాలు ఉపయోగిం చాల న్నా, సమావేశ ములకు, జెండాలు, బ్యానర్లు, పోస్టర్స్ ఏర్పాటు కొరకు తప్పనిసరిగా అనుమతి పొందాలి అని తెలియజేసారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగిం చుకునేట్లు చేయుట కొరకు, ఓటర్లకు అన్ని సౌకర్యములు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దివ్యాంగుల కొరకు పోలింగ్ కేంద్రం వద్ద వీల్ చైర్ ఏర్పాటు చేస్తామని, రావికమతం మండలంలో గల చీమలపాడు, ములకలపల్లి పోలింగ్ కేంద్రాలలో కొన్ని శివారు గ్రామాల ఓటర్లకు వాహనాల ద్వారా రవాణా సౌకర్యము కల్పించబడునని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి ఏ.జి.చిన్ని కృష్ణ, తహశీల్దార్ వేణుగోపాలరావు, రెవెన్యూ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో నూకాలమ్మ అమ్మవారి ఉత్సవాలు

విశాలాంధ్ర - కే.కోటపాడు: కొత్త అమావాస్యను పురస్కరించుకొని పలు గ్రామాల్లో నూకాలమ్మ అమ్మవారి పండుగను ఘనంగా నిర్వహించారు. కే.కోటపాడు, గొండు పాలెం, చౌడువాడ, దాలివలస తదితర గ్రామాల్లో నూకాంబిక అమ్మవారి ఆలయాలు సర్వాంగ సుందరంగా అలంకరించారు. సోమవారం అమ్మవారికి ఉదయం నుండే పసుపు కుంకు మలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాదం, మజ్జిగ ఉచితంగా పంపిణీ చేశారు. గొండు పాలెం ఆలయ ప్రాం గణంలో అన్న సమారాధన ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు హాజరై అన్న ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో మహిళల కోలాటం ప్రదర్శన ఏర్పాటు చేశారు. మాడుగుల నియోజకవర్గ టీడీపీ, వైసీపీ అభ్యర్థులు పైలా ప్రసాదరావు, ఈర్లే అనురాధలు పలు గ్రామాల్లో నూకాంబిక అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

ఘనంగా కొత్త అమావాస్య జాతర

విశాలాంధ్ర - యస్.రాయవరం: కొత్త అమావాస్య జాతర ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని వాకపాడు, పెనుగొల్లు, యస్. రాయవరం, పెద ఉప్పలం తదితర గ్రామాల్లో నూకాంబిక ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తిమ్మాపురం గ్రామంలోని పాయకరావుపేట వైసీపీ అభ్యర్థి కంబాల జోగులు అమ్మవారిని దర్శించుకున్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

టీడీపీ జిల్లా అధ్యక్షులు బుద్దనాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: సంక్షేమ పథకాలకు టీడీపీ పార్టీకి పెట్టింది పేరని సంక్షేమానికి అన్న నందమూరి తారకరామారావు బ్రాండ్ అంబాసిడర్ అని చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో టీడీపీకి సంపద సృష్టించి పెరిగిన ఆదాయంతో ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేసిందే తప్ప సంక్షేమం కోసం అప్పులు చేయమని అభివృద్ధి కోసమే అప్పులు చేయవలసి ఉంటుందని మాకు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళని టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 5 సంవత్సరాల కాలంలో 20 లక్షల ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తామని, లేదా ఉద్యోగాలు వచ్చే వరకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు అందిస్తామని, యువతకు మెగా డీఎస్సీ విడుదల చేసి తీరుతామని నాగ జగదీష్ ఆశాభావం వ్యక్తపరిచారు. స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15000 రూపాయలు, ప్రతి రైతుకు ఏటా 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని, ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేసి తీరుతామని నాగ జగదీష్ అన్నారు. 18 సంవత్సరాల నుండి ప్రతి మహిళకు 1500 రూపాయలు ప్రతి నెల ఇస్తామని, మహిళలకు జిల్లా వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని నాగ జగదీష్ అన్నారు. పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులకు, దివ్యాంగులకు ఒకటవ తేదీన ఇంటి వద్దకే 4 వేల పెన్షన్ ఇస్తామని ఏప్రిల్ నుండి పెంచిన 1000 రూపాయలు జూలై నెల పెన్షన్‌తో కలిపి 7000 రూపాయలు చెల్లిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని అన్నారు. పెన్షన్ల విషయంలో అవ్వ తాతలతో శవ రాజకీయాలు చేస్తూ 33 మందిని పొట్టన పెట్టుకున్నారని ఇది జగన్ రెడ్డి క్రూరత్వం, పెత్తందారితనం తేటతెల్లమైందని, సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి జీతగాళ్ల చేత అసత్య ప్రచారాలు అబద్ధాలతో చెప్పించడం చూస్తుంటే, అబద్ధాలను నిజమని చెప్పే విధంగా పెట్టింది పేరు జగన్ రెడ్డినని ఎద్దేవా చేశారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తామని 27 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు మేలు చేస్తామని, ఒక ట్రాక్టర్ ఇసుక ద్వారా ఇప్పుడు వైసీపీ హయాంలో 5000 నుండి 6000 ఉందని ఈ విధానానికి స్వస్తి చెప్పి ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని తీసుకువచ్చి అసంఘటిత కార్మికులకు న్యాయం చేస్తామని అన్నారు.

దివ్యాంగులకు త్వరలో మంచి రోజులు

కూటమి అభ్యర్థి కొణతాల

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: వికలాంగులకు త్వరలో మంచి రోజులు రానున్నాయని మాజీ మంత్రి, అనకాపల్లి జనసేన, బీజేపీ, టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. సోమవారం రింగ్ రోడ్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో నరేంద్ర మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు వేల రూపాయలు పెన్షన్ 6000 రూపాయలకు పెంచడం జరుగుతుందని చంద్రబాబు ఇచ్చిన హామీ దివ్యాంగుల జీవితాల్లో వెలుగును నింపింది అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న వికలాంగులకు చంద్రబాబు నిర్ణయం ఆనందాన్ని కలిగించిందన్నారు. దివ్యాంగులు భయపడాల్సిన పని లేదన్నారు. వారికి అండగా నిలవడం జరుగుతుందన్నారు. ముందుగా పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి ఉన్నప్పుడు వికలాంగులకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా పింఛన్లు అందజేయడం జరిగిందన్నారు. ఆపరేషన్లకు నిధులు కేటాయించా మన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు వికలాంగులు పడ్డ వేదన అంతా ఇంత కాదన్నారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ వికలాంగులను దేవుడు పుత్రులుగా భావించి దివ్యాంగులుగా నామకరణం చేసిన వ్యక్తి నరేంద్ర మోడీ అన్నారు. ముందుగా వికలాంగులు చంద్రబాబు హామీ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘం అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ నాదముని ఫణీంద్ర, టీడీపీ నాయకులు మల్ల సురేంద్ర, షేక్ బాబర్ తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది త్రిబుల్ ఇంజిన్ సర్కార్

రాష్ట్ర ప్రయోజనాల కోసమే పవన్ పోరాటం

మాజీ మంత్రి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఈ రాష్ట్రానికి దిశా దశ పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యమని మాజీ మంత్రి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని నమ్మే నిస్వార్థ జీవి పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అనకాపల్లి వచ్చిన వారాహి విజయ యాత్రను తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పవన్ కళ్యాణ్ వెంట యువకులే ఉంటారు అని విమర్శలు చేసే వారికి వారాహి విజయ యాత్రకు అశేషంగా తరలివచ్చిన అన్ని వర్గాల ప్రజలే సమాధానంగా నిలిచారని తెలిపారు. గత ఎన్నికల్లో గాజువాక, భీమవరం నుంచి పోటీ చేసే ఓడిపోయిన ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని నన్ను ఆదరిస్తున్నారని పవన్ చెప్పడం ఆయన సంస్కారానికి నిదర్శనం అన్నారు. పవన్ కళ్యాణ్ బిజెపితో పొత్తు ఎందుకు పెట్టుకున్నారని చాలామంది ప్రశ్నిస్తున్నారని పోలవరం, సుజల స్రవంతి, స్టీల్ ప్లాంట్ వంటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రభుత్వంలోనే స్టీల్ ప్లాంట్ లాంటి సంస్థలు కొనసాగేలా ఒప్పించిందికే బిజెపితో పొద్దు అవసరమని అన్నారు. బిజెపిని ఒప్పించి తెలుగుదేశం పార్టీని సైతం ఎన్డీఏలోకి చేర్పించిన ఘనత కూడా పవన్ కళ్యాణ్ కి దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి తప్ప ఎన్ని సీట్లు తీసుకున్నామన్నది ముఖ్యం కాదని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ రాష్ట్రానికి సమర్థవంతమైన నాయకుడు కావాలని ఆ నాయకుడు చంద్రబాబు నాయుడు అని గమనించే జనసేన మద్దతు ఇచ్చినట్లు తెలిపారు. ఈ రాష్ట్రంలో రాబోయేది త్రిబుల్ ఇంజిన్ సర్కారని దీంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ వారాహి విజయ యాత్రలో స్థానిక సంస్థలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కా రానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం శుభపరిణామన్నారు. నూకాంబిక అమ్మవారి జాతరను రాష్ట్ర జాతరగా చేస్తామని, శిథిలావస్థలో ఉన్న 11 గ్రోయిన్లను పూర్తిస్థాయిలో పునరుద్దిస్తామని, మూతపడ్డ షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని, ఏపీ ఈపీడీసీఎల్ లోకి విలీనమైన ఆర్ఇసిఎస్ ను తిరిగి కోపరేటివ్ సొసైటీలోనే కొనసాగిస్తామని, జిల్లా ప్రధాన కేంద్రంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను తరలిస్తామని, పారిశ్రామిక వాడను అభివృద్ధి చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామనే హామీలను కూటమి ప్రభుత్వ అధికారులకు వచ్చిన వెంటనే అమలు చేస్తామని పవన్ కళ్యాణ్ చెప్పడం సంతోషాన్ని ఇచ్చిందని కొణతాల తెలిపారు. విలేకరుల సమావేశంలో లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బిశెట్టి బాబ్జి, టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, పట్టణ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు. జనసేన నాయకులు దూలం గోపి, శ్రీరామదాసు గోవిందా, రమణ, అప్పికొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

యోగా సహ ఉపాధ్యాయ శిక్షణా శిబిరం సేవలు వినియోగించుకోండి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అన్ని వయసుల వారికి ఎన్నో ఆరోగ్య సమస్యల నుంచి కాపాడేది ఒక యోగా మాత్రమే అని పూజ్య స్వామి రిత్‌దేవ్జి పతంజలి అన్నారు. పతంజలి యోగా సమితి హరిద్వార్ పర్యవేక్షణలో(అసిస్ట్ యోగా టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్)జార్జ్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న 25 రోజుల శిక్షణా తరగతులకు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. యోగ్ పీఠ్, హరిద్వార్, తెలుగు ఉమ్మడి రాష్ట్రాల కోఆర్డినేటర్, పతాంజలి యూత్ ప్రెసిడెంట్ తెలంగాణ, ఆంధ్ర అశోక్ ఆర్య జి, పర్యవేక్షణలో 25 రోజులు శిక్షణ తరగతులు సాధకులు వినియోగించుకోవాలన్నారు. ఉదయం ఒక బ్యాచ్, సాయంత్రం మరో బ్యాచ్ ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండు గంటల సమయం ఎందుకు కేటాయిస్తే చాలు అన్నారు. ప్రధానంగా విద్యార్థులకు జ్ఞాపక శక్తిని పెంపొందించడమే కాకుండా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలకు కూడా ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. యోగాతో ఇమ్యూనిటీ శక్తి పెరిగి ఆరోగ్యంగా జీవించేందుకు కొద్దిపాటి వ్యాయామం అయినా అవసరమని అందుకు ఇదే చక్కటి మార్గమని అన్నారు. శిక్షణ పొందిన వారు ప్రతి ఒక్కరికి మన భారత స్వాభిమాన ట్రస్ట్ పతంజలి వారి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రతి ఒక్కరిని సభ్యులుగా తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ విష్ణుమూర్తి, జిల్లా అధ్యక్షునిగా భీశెట్టి దొరమ్మ నాయుడు, పెంటకోట సుబ్రహ్మణ్యం, బి.ఎస్.ఎం.కె. జోగి నాయడు, బీమర్శెట్టి శ్రీనివాసరావు, జి .మంగయ్య, కొణతాల శివాజీ, కె వి.వి. సత్యనారాయణ, కాండ్రేగుల చిన్న, కోలాపర్తికన్నబాబు, ఆళ్ల సూర్య రామకృష్ణ, కొణతాల పెద్ద, మల్ల నరసింగరావు, బుద్ద సత్యనారాయణ కర్రి గంగాధర్, వంశీధర్, రోహిణి(మహిళాయోగా), రవణమ్మ, బిశెట్టి లక్ష్మి, పి.సత్యనారాయణ, పెంటకోట సత్యనారాయణ, తుమ్మపాల శ్రీ కృష్ణ, యోగ బిఎస్ఆర్, మాదేటి జగన్ పాల్గొన్నారు.

జనసేనలో చేరిన వైసీపీ నేత డిఎస్ఎన్ రాజు

విశాలాంధ్ర - రాంబిల్లి: రాంబిల్లి మండలం సీతపాలెం గ్రామానికి చెందిన యలమంచిలి నియోజకవర్గ వైసీపీ సీనియర్ కీలక నేత డిఎస్ఎన్ రాజు (బుజ్జి) వారాహి యాత్రలో భాగంగా అనకాపల్లి వచ్చిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జనసేనలోకి చేరినడిఎస్ఎన్ రాజుకు పవన్ కళ్యాణ్ పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా డిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జన సేన పార్టీ విజయానికి కృషిచేయాలని, ఎన్డీఏ కూటమి యలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కు ఘనమైన విజాయాన్ని అందించేందుకు మరింతగా కృషి చేయాలని జనసేనాని పవన్ కళ్యాన్ తనకు సూచించారన్నారు.పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు యలమంచిలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సిఎం రమేష్ విజయానికి తాను సైనికుడిలా పనిచేస్తానని డిఎస్ఎన్ రాజు తెలిపారు.కాగా యలమంచిలి నియోజకవర్గంలోని వైసీపీలో కీలక పాత్ర పోషించిన సీనియర్ యువనేత డిఎస్ఎన్ రాజు పవన్ కళ్యాన్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరడంతో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

వాలంటీర్లను లాగిన్ నుండి వెంటనే తొలగించాలి

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండలంలో రాజీనామాలు చేసిన వాలంటరీలను పంచాయతీ కార్యదర్శుల లాగిన్ నుంచి వెంటనే తొలగించాలని లేనిపక్షంలో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని మండల టిడిపి నాయకులు ఎంపీడీవో చంద్రరావుకు ఫిర్యాదు చేశారు. రాజీనామా చేసి రోజులు గడుస్తున్నా కార్యదర్శులు లాగిన్ నుండి వారిని తొలగించలేదని ఈ విషయం పలు అనుమానాలకు తావిస్తుందని శెట్టిపాలెం సర్పంచ్ టీడీపీ సీనియర్ నాయకుడు అల్లు రామనాయుడు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శేషు కుమార్, మాగవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము, నారాయణరాజుపేట మాజీ సర్పంచ్ గిరి, నర్సీపట్నం నియోజవర్గం మీడియా ఇన్‌చార్జ్ కోసూరు శ్రీను, తామరం టిడిపి నాయకులు సింహాద్రి పాల్గొన్నారు.

800 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం

విశాలాంధ్ర - గొలుగొండ: గొలు గొండ మండలం కృష్ణదేవి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల పాత కృష్ణ దేవిపేట గ్రామ సరిహద్దుల్లో నాటు సారా తయారు చేసేందుకు ఉపయోగించే ఎనిమిది వందల లీటర్ల బెల్లపు పులుపును ధ్వంసం చేయడం జరిగిందని కేడీపేట ఎస్సై ఎం.ఉపేంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తమ సిబ్బందితో దాడులు నిర్వహించి బెల్లం పులు పును ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఎవరైనా సంఘ విద్రోహ చర్యలకు పాల్పడిన నాటు సారా తయారీ విక్రయాలు చేసిన అటువంటి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగు తుందని అన్నారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ చిరంజీవి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీలోకి పలువురు చేరిక

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో సర్వసిద్ధి గ్రామంలో టీడీపీలోకి పలువురు చేరారు. సోమవారం గ్రామంలో వైసీపీ నుంచి పలు కుటుంబాలు పాయక రావుపేట నియోజకవర్గం టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిని వంగలపూడి అనిత సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, మాజీ సర్పంచ్ పడమట సతీష్, ఉప సర్పంచ్ వెంకటేశ్వరరావు, గుండుబోగుల గోవిందరావు, టీడీపీ నాయకులు అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

10న కాంగ్రెస్ నియోజకవర్గ సమావేశం

విశాలాంధ్ర - చీడికాడ: మండల కేంద్రంలోని ఈ నెల 10వ తేదీ బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు శ్రీనివాస్ అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ నామినేషన్‌కు సంబంధించిన విషయాలపై చర్చించడం జరుగుతుందన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

విశాలాంధ్ర అనకాపల్లి
పేజీ : 2
మంగళవారం 09, ఏప్రిల్ 2024

147 అక్రమ మద్యం సీసాలతో ముగ్గురు వ్యక్తులు అరెస్టు

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణంలో లోగల వివిధ చోట్ల మద్యం అక్రమంగా రవాణా చేయబడుతుందనే సమాచారం మేరకు పట్టణ సీఐ .ఎం. నాగేశ్వరరావు , ఎస్సై . జి. లోవరాజు, సిబ్బందితో నిర్వహించిన దాడుల్లో బలిజిపేట మెయిన్ రోడ్ వద్ద అలజంగి గ్రామానికి చెందిన యాంద్రపు శ్రీనివాసరావు అనే వ్యక్తి 9వేల రూపాయలు విలువ గల 70 మద్యం బాటిల్‌తో పట్టు పడడం జరిగింది. అదేవిధంగా చర్చి సెంటర్ వద్ద గొల్లపల్లి గ్రామానికి చెందిన భోగాది సత్యనారాయణ ఆరు వేల నూట పది రూపాయలు విలువగల 47 మద్యం బాటిల్సతో, ప్రసాద్ నగర్ కాలనీలో కోమటిపల్లి గ్రామానికి చెందిన రౌతు సింహాచలం మూడు వేలు విలువ గల 30 మద్యం బాటిల్ రవాణా చేస్తూ పట్టుబడ్డారు. అనంతరం నిందితులను అదుపులోకి తీసు కొని, మొత్తం 147 మద్యం బాటిల్, మూడు టూవీలర్లు సీజ్ చేసి, ముద్దాయిలపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు.

ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీనూకాలమ్మ తల్లి జాతర కు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-చోడవరం : ఉత్తరాంధ్ర కల్పవల్లి అనకాపల్లి జిల్లా చోడవరం లో కొలువుదీరిన నూకాలమ్మ కొత్త అమావాస్య జాతరకు సోమవారం వేకువ జాము నుండి భక్తులు పోటెత్తారు. చోడవరం కు చెందిన దియ్యా వంశస్తులు చే చోడవరం - బీకినాడ రోడ్డులో కొన్ని దశాబ్దాల క్రితం నిర్మించబడిన నూకాలమ్మ ను చోడవరం చుట్టు ప్రక్కల సుమారు 40కు పైగా గ్రామాల ప్రజలు దర్శనం చేసుకుని తమ మొక్కులు తీర్చుకుంటారు. నేటికీ దియ్యా వంశీకుల ఆధ్వర్యంలోనే కొత్త అమావాస్య జాతర, పండుగలు నిర్వహిస్తుండటం ఇక్కడి ఆనవాయితీ, సాంప్రదాయంగా నిలుస్తోంది. సోమవారం వేకువ జాము నుండి అమ్మవారికి శ్రీ సూక్త పూర్వకముగా పంచామృత సహిత పసుపు, కుంకుమ అభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉపాధి కూలీలకి మౌలిక సదుపాయాలు కల్పించండి

విశాలాంధ్ర-మాకవరపాలెం : సోమ వారం ఉదయం 6 గంటలకు పైడిపాల, రాచపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పనులు సందర్శించిన ఎంపీడీవో చంద్ర రావు. వేతన పరులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు మరియు టెక్నికల్ అసిస్టెంట్లకు మస్టర్లు తనిఖీ చేసి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేసారు. మరియు త్రాగునీటి సమస్య లేకుండా టెంట్లు వేసి ఉండవలసినదిగా ఆదేశించడమైనది ఉపాధి కూలీలకు మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందించాలని ఆయన అన్నారు.

ఘనంగా కొత్త అమావాస్య జాతర

విశాలాంధ్ర-మాకవరపాలెం: కొత్త అమావాస్య పండుగ సందర్భంగా బూరుగుపాలెం శివారు రామారాయుడు పాలెంలో గ్రామ దేవత అయిన నూకాలమ్మ తల్లి ని దర్శించుకున్న మండల టిడిపి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి చిరంజీవి మాజీ వార్డు మెంబర్ మేరపరెడ్డి అప్పలనాయుడు టిడిపి నాయకులు మేరపరెడ్డి మోతి నాయుడు రాజాన రమణ ఎతంశెట్టి పాండవులు నూక నాయుడు చిన్న రాజు బాబు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

భీమిలిలో షాధీ ఖానా నిర్మిస్తా...

ఇఫ్తార్ విందులో గంటా శ్రీనివాసరావు..

విశాలాంధ్ర -భీమిలి : భీమిలిలో సోమవారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో భీమిలి టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముస్లిం మైనారిటీలకు టిడిపి ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే భీమిలిలో పెండింగ్ లో ఉన్న షాదీఖానా, అబ్దుల్ కలాం హౌసింగ్ కాలనీ పనులు పూర్తి చేస్తానని ఈ సందర్భంగా ముస్లిం నాయకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముస్లిం ప్రతినిధులు బషీర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

10న ముద్దుర్తికి మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి గంటా

విశాలాంధ్ర-చోడవరం : ఈ నెల 10వ తేదీన వైఎస్సార్ సీపీ సర్పంచులు తెలుగుదేశం పార్టీలో చేరికల కార్యక్రమానికి మాజీ మంత్రి, భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావును చోడవరం మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ఆహ్వానించారు. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును, మండలంలోని ముద్దుర్తి గ్రామ సర్పంచ్, మరో ఐదుగురు సర్పంచ్ లు తెలుగుదేశం పార్టీలో చేరుతున్న సందర్భంగా ఈ నెల 10న గ్రామంలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరామన్నారు. ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని, పార్టీ బలోపేతానికి దోహదపడే కార్యక్రమాలు చేపట్టాలని గంటా సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మత్స్యరాజు, భోగాపురం మాజీ సర్పంచ్, బెన్నవోలు మాజీ వైస్ సర్పంచ్ రమణ, పనసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గణేశ గాయిత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం శ్రీ గణేష్ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం (ట్రస్ట్) ఆధ్వర్యంలో నేడు స్వస్తి శ్రీ చాంద్రమాన క్రోధి నామ సంవత్సర పంచాంగం శ్రవణం నిర్వహించనున్నట్లు ట్రస్టు గౌరవ అధ్యక్షులు కందర్ప కృష్ణ మూర్తి, రామేశం, మంథా గౌరీ శంకర్, అధ్యక్ష, కార్యదర్శులు పుల్లేటి శ్యామ్ ప్రసాద్, విజయమూరి శంకర్ లు సోమవారం ఓ ప్రకటన లో తెలిపారు. గణేష్ గాయత్రి బ్రాహ్మణ భవనం నందు విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ వేలమూరి రామారావుచే పంచాంగ శ్రవణం, తదనంతరం ఉగాది పచ్చడి వితరణ, ట్రస్ట్ బ్రాహ్మణ సభ్యులకు వందిత, వేదాశీర్వచనం మొదలగు కార్యక్రమములు నిర్వహిస్తా మన్నారు. కార్యక్రమంలో సభ్యులు తప్పనిసరిగా పాల్గొని, బ్రాహ్మణ ఐక్యతను చాటవలసిందిగా వారు కోరారు. హాజరైన వారికి అల్పాహారం విందు కలదన్నారు. సంఘం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలకు విరాళాలు ఇవ్వదలిచిన వారు ట్రస్ట్ అకౌంట్ నాకు నేరుగా జమ చేయవచ్చునని తెలిపారు. ఆ స్క్రీన్ షాట్ అధ్యక్ష, కార్యదర్శులు నెంబరు కు పంపమని తెలియజేశారు. శ్రీ గణేష్ గాయత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్, యూనియన్ బ్యాంక్ చోడవరం, అకౌంట్ నెంబరు: 008211010000064, ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్: UBIN0800821, పేన్ నెంబర్: AALTS6200P. కార్యక్రమంలో ఉపాధ్యాయుల శ్రీనివాస రావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘనంగా నూకాలమ్మ తల్లి పండగ

అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి బండారు

విశాలాంధ్ర-పరవాడ: కొత్తఅమావాస్య సందర్భంగా సోమవారం నూకాలమ్మ అమ్మవారి పండుగను గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పరవాడ, వెన్నెలపాలెంలో గ్రామాల్లో అమ్మవారి ఆలయాలకు వేకువ జామునుండే భక్తులు భారులు తీరారు. అమ్మవారికి కానుకలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. వెన్నెలపాలెంలో మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదం స్వీకరించారు. పరవాడలో ఎంపీపీ ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, మాజీ సర్పంచులు చుక్కారామునాయుడు, పైల అప్పారావు, తదితరులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసారు. మధ్యాహ్నం ఆయా గ్రామాల్లోని ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన అన్నసమారాధనలకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. నాయకులు రెడ్డి శ్రీనివాసరావు, బండారు రామారావు, పైల చినకున్నాయుడు, అభినాయుడు తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన చిన్నారులను తల్లిదండ్రులకు అప్పగింత

- 6 గంటల్లో ఆచూకీ - ఎస్ఐ లోకేశ్వరరావు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలం గర్భం గ్రామానికి చెందిన షేక్ ఫరీద్ ఖాన్ (12) షేక్ ఉమర్ ఖాన్ ఇద్దరు అన్నదమ్ముల ఆదివారం సాయంత్రం నుండి కనబడటం లేదని ఎస్ఐ బి.లోకేశ్వరరావు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి 6 గంటల్లో పిల్లల ఆచూకీ కనుగొన్నారు. సోమవారం నాడు చిన్నారులను పోలీస్ స్టేషన్ పరిధిలో వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పట్టరాని ఆనందం వ్యక్తం చేశారు.

మార్పు రావాలంటే.... కూటమి అభ్యర్థులు గెలవాలి

5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత

విశాలాంధ్ర-పీఎంపాలెం: రాబోయేది చంద్రన్న సారధ్యంలోని ఉమ్మడి ప్రభుత్వం అని, ప్రస్తుత ఈ అవినీతి అరాచక ప్రభుత్వానికి ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని,రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత అన్నారు. జీవీఎంసీ 5వ వార్డు పరిధి మధురవాడ,బొట్లవానిపాలెం టిడిపి పార్టీ కార్యాలయంలో 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత,టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, వార్డ్ అధ్యక్షులు నాగోతి వెంకటసత్యనారాయణ (జపాన్)ఆధ్వర్యంలో టిడిపి(ఉమ్మడి కూటమి) ముఖ్య నాయకులు, కార్యకర్తలు,పార్టీ అభిమానులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి భీమిలి నియోజకవర్గం అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు స్థానిక ప్రజలు, అనుచరులు,టిడిపి ఉమ్మడి పార్టీల అభిమానులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మొల్లి హేమలత,మరియు వక్తలు మాట్లాడుతూ...భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలపడమే మన ఉమ్మడి అభ్యర్థి గంటా లక్ష్యమని, ప్రజలకు సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా చంద్రన్న ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రభుత్వం రాబోతుందని జనరంజక పాలన అందిస్తుందని తెలిపారు.కొద్ది రోజుల్లో అరాచకపాలన కనుమరుగై కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతుందని వారు అన్నారు. అనంతరం మాజీ మంత్రి ప్రస్తుత ఎన్ డి ఏ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గంటా శ్రీనివాస్ రావు సమక్షంలో పి.ఎం-1కాలనీ,ఓజోన్ వాలి కాలనీ,రాజీవ్ గృహకల్ప కొత్త కాలనీ,ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ,స్వతంత్రనగర్, నగరంపాలెం, సాయిరాంకాలనీ తదితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు టిడిపి లో చేరారు. వారందరికీ టిడిపి పార్టీ కండువాలు వేసి గంటా శ్రీనివాసరావు పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. రాష్ట్రంలో నూతన శకం ఆవిర్భావం కోసం వైసీపీ నాయకులు అపార్టీని వీడుతున్నారని,చంద్రబాబు నాయకత్వం అవసరమని భావించి టీడీపీ లో చేరుతున్నారన్నారు.టిడిపి తోనే మేము సైతం అంటూ..ని మొదటిసారి ఓటు హక్కు కలిగిన యువకులు పార్టీ కండువాలు బహూకరించారు. ఈకార్యక్రమంలో...ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు వాండ్రాశి అప్పలరాజు, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు పిల్లి వెంకటరావు, పార్లమెంటరీ ఉపాధ్యక్షులు బోయి వెంకటరమణ (శ్రీను), బిదవ జనసేన పార్టీ అధ్యక్షులు దేవర శివ ,బిజెపి వార్డ్ అధ్యక్షులు డి ఆర్ కె రాజు, వార్డు టీడీపీ ఉపాధ్యక్షులు ఈగల రవికుమార్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, ఉపాధ్యక్షులు వియ్యపు నాయుడు, యువత అధ్యక్షులు కొండపు రాజు, జనసేన నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల గణేష్,శ్రీను, బిజెపి నాయకులు సుబ్బరాజు, టీడీపీ యువత అధ్యక్షులు కొండపు రాజు, టీడీపీ బీసీ సెల్ నాయకులు బొడ్డేపల్లి రంగారావు, ఎస్సీ సెల్ నాయకులు లంక రాజేంద్రప్రసాద్, మహిళా నాయకురాలు సరస్వతి, సునీత, అరుణ జ్యోతి, వనిత, గృహలక్ష్మి, నాగోతి సునీత ,కృష్ణవేణి ,దేవి, ఆదిలక్ష్మి, గడ్డి శ్రీను, ఈగల అప్పలనాయుడు ,బోరా అప్పల సూరిబాబు రెడ్డి, వైకుంఠరావు, కురుమోజు గోవిందరావు ,ఆవాల నీలయ్య, జోగేశ్వరరావు పాత్ర, కొత్తల శ్రీనివాసరావు ,ముచ్చి రామునాయుడు, రామునాయుడు, గంట రమేష్, నూకరాజు, మకర రవికుమార్, ఓలేటి శ్రావణ్, ఈ మంది రాజు, విష్ణు మాధవ హరికృష్ణ రాంబాబు ,బొట్ల కోటేశ్వరరావు, టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవికి ఆసుపత్రుల్లో అత్యవసర సేవలపై కలెక్టర్ సమీక్ష

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యాధికారులకు సూచన...

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : వేసవి కాలంను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేపట్టవలసిన అత్యవసర చర్యల పై, మౌలిక వసతుల కల్పనపై సోమవారం ఆంధ్ర వైద్య కళాశాల సెమినార్ హాలులో జరిగిన హెచ్.డి.ఎస్.(హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ) సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున సమీక్షించారు. ప్రభుత్వ అధికారుల సభ్యులతో కూడిన కమిటీతో మాత్రమే నిర్వహించిన సమావేశంలో పలు అంశాలు చర్చించారు. కేజీహెచ్, విక్టోరియా, చెస్ట్, ఈ.ఎన్.టి., మెంటల్ కేర్, నేత్ర వైద్యశాల, రాణి చంద్రమదేవి ఆసుపత్రుల్లో శానిటేషన్, త్రాగునీరు, మెడిసిన్ అందుబాటులో ఉంచుట మరియు అత్యవసర అనుమతుల పై చేపట్టవలసిన చర్యలపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ముందుగా కేజీహెచ్ పనులపై సమీక్షించిన నీటి వనరులను సమకూర్చుకోవాలని సూచించారు. అవసరమైన మేరకు త్రాగునీరు కొరకు అదనంగా మూడు ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. వార్డులను సక్రమంగా నిర్వహించాలని, ఆ బాధ్యతను ఆయా విభాగాల హెచ్.వో.డి.లు తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. అశోక్ కుమార్ చేపట్టిన అత్యవసర పనులకు సంబంధించిన చర్యలపై ప్రతిపాదనలను కమిటీకి వివరించారు. విక్టోరియా, చెస్ట్, ఈ.ఎన్.టి., మెంటల్ కేర్, నేత్ర వైద్యశాల, రాణి చంద్రమదేవి ఆసుపత్రుల్లో సమకూర్చవలసిన అత్యవసర వసతులపై ఆరా తీసిన కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వివిధ ఆసుపత్రుల్లో చేపట్టాల్సిన పనులపై సమీక్షించి పలు సూచనలు చేశారు. జిల్లా యంత్రాంగం తరఫున ఆసుపత్రులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని, దీన్ని దృష్టిలో ఉంచుకొని వైద్యాధికారులు మెరుగైన పనితీరును కనబరిచి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని, ఖచ్చితమైన సమయపాలన పాటించాలని ఆదేశించారు. సమావేశంలో జీవీఎంసీ ఏడీసీ సన్యాసిరావు, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. బుచ్చిరాజు, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. అశోక్ కుమార్, డీఎం %ఎ హెచ్వో పి. జగదీశ్వరరావు, డీసీహెచ్ఎస్ రమేష్ కిషోర్, వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు. ...